క్లుప్తంగా

పేదల వైద్యం కోసమే సీఎంఆర్ఎఫ్



చెక్కు అంజేస్తున్న ఎమ్మెల్యే

ఎలిగేడు: సీఎంఆర్ఎఫ్ పథకంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆర్థికంగా ఆదుకుటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని శివపల్లిలో బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ముప్పిరితోటకు చెందిన సీహెచ్.తిరుపతిరావుకు మంజూరైన రూ.60వేలు, మల్లయ్యకు రూ.33వేలు, లాలపల్లికి చెందిన లచ్చమ్మకు రూ.14,500 విలువ గల చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, పూరెల్ల మల్లేశం, ఉన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

జూలపల్లి: గ్రామాల్లోని పారిశుధ్య పనులను, తాగునీటి సమస్యలు, ప్లాంటేషన్, ఫాగింగ్, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు సమన్వయంతో పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి వెటర్నరీ ఏడీ శంకర్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంపై గ్రామాల ప్రత్యేకాధికారులు, పీవో, టీఏ, పంచాయతీ ఆపరేటర్లు, ఉద్యోగులతో గూగుల్ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి ఉన్నారు.

అల్లర్లకు దూరంగా ఉండాలి

మంథని: అల్లర్లు, అవాంచనీయ సంఘటనలకు దూరంగా ఉండాలని మంథని సీఐ బి.రాజు సూచించారు. సర్కిల్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్, కేడీలు, డీసీలతో బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ సమావేశమయ్యారు. గొడవలు, నేరాలకు దూరంగా ఉండాలని, మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. కండిషన్ బెయిల్‌పై వచ్చిన ప్రతీ ఒక్కరు వారి వారి పోలీస్‌స్టేషన్లలో ప్రతీవారం సంతకం చేసి వెళ్లాలని ఆదేశించారు. ఎస్ఐ వెంకటకృష్ణ ఉన్నారు.

ఘనంగా గణపతి హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. శ్రావణ తొలి బుధవారం పురస్కరించుకొని ఆలయం అర్చకులు ఉదయం శ్రీఅయ్యప్ప స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి కండెం సురేశ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



తనిఖీ చేస్తున్న సీఐ.ప్రవీణ్, ఎస్సై స్వామి

పాలకుర్తి: రహదారిపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మద్యంతాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి సీఐ.ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని కన్నాల టోల్‌ప్లాజా వద్ద స్థానిక ఎస్సై స్వామి ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు.

నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

కోల్‌సిటీ: గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన బండారి నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. మృతురాలి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. నేత్రదాత కుమారుడు రాజలింగయ్య, కోడలు భూమక్కకు అభినందన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీరదానంపై అవగాహన కల్పించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, 8వ కాలనీ అధ్యక్షుడు అనంతరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- జెడ్పీ సీఈవో నరేందర్, మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి



కమాన్‌పూర్: పనులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో నరేందర్, మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి

కమాన్‌పూర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని జెడ్పీ సీఈవో నరేందర్, మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వారు బుధవారం పర్యటించారు. కాలనీలోని పరిసరాలు, మురుగు కాలువలను పరిశీలించారు. గ్రామాల్లో ఎప్పటి కప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సురేశ్, ఎంపీవో భాస్కర్, కార్యదర్శి తిరుపతి ఉన్నారు.

మూడోరోజు స్వచ్ఛదనం-పచ్చదనం

ఎలిగేడు: మండలంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం బుధవారం మూడోరోజు కొనసాగింది. ర్యాకల్‌దేవ్‌పల్లి, లాలపల్లి, శివపల్లి పాఠశాలల్లో పిచ్చిమొక్కలను తొలగించారు. పలు గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

మంథని: మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మురుగు కాల్వల్లో నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు పూడ్చివేయించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్ ఉన్నారు.

నీరు నిల్వలేకుండా చూడాలి

జూలపల్లి: గ్రామాల్లో దోమలు వృద్ధి చెందకుండా, నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారి అనిల్‌రెడ్డి ఆదేశించారు. పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దాపూర్‌లో గుంతలు పూడ్చగా, వెంకట్రావుపల్లె, కుమ్మరికుంట, బాలరాజుపల్లెలో చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

39వ డివిజన్ ఖాజీపల్లిలో..

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ఖాజీపల్లిలో బుధవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మూడోరోజు డివిజన్ కార్పొరేటర్ జెట్టి జ్యోతి-రమేశ్ ఆధ్వర్యంలో గ్రామంలో స్వచ్ఛదనం పరిశుభ్రత నిర్వహించారు. డివిజన్ స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటా



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన మధునయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే బుధవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

జర్నలిస్ట్ అంతిమ యాత్రలో మాజీ మంత్రి

గోదావరిఖని: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య అంత్యక్రియల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. బుధవారం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

నూతన సభావేదిక ప్రారంభం



ప్రారంభిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: జీఎం కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సభావేదికను ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. సభావేదిక నిర్మాణంతో ప్రతీ కార్యక్రమం ఘనంగా నిర్వహించే అవకాశం ఏర్పడిందన్నారు. ఎస్వోటూ జీఎం రామ్మోహన్, పర్సనల్ ఏజీఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి

గోదావరిఖని: సైబర్‌నేరాలు, మోసాలు పెరిగిన నేపథ్యంలో సెల్‌ఫోన్ వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని రామగుండం సైబర్‌క్రైం సెక్యూరిటీ బ్యూరో సీఐ కృష్ణమూర్తి సూచించారు. ఆర్జీ–1 కాన్ఫరెన్స్ హాలులో సైబర్‌క్రైంపై బుధవారం సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్, లోన్‌యాప్ మోసాల గురించి వివరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ సిబ్బంది, వెంకటేశ్, శ్రీనివాస్, శ్రీధర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేశ్, అక్బర్‌అలీ, చంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేస్తున్న పోస్ట్‌మాస్టర్, గ్రామస్తులు

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లికి చెందిన డిష్ నగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా అతడి కుటుంబానికి గ్రామస్తులు, మిత్రులు కలిసి సేకరించిన రూ.78వేలు నగేష్ కూతురు సుకృతి పేరుమీద బసంత్‌నగర్ పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత పత్రాలను పోస్టుమాస్టర్ కన్నం ఓదెలు చేతులమీదుగా బుధవారం నగేష్ భార్య జ్యోతికి అందజేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఒడ్నాల సురేశ్, కేశ నరేశ్, నెరవట్ల ప్రభాకర్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

లాభాల్లో వాటా ప్రకటించాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి యాజమాన్యం ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటాను వెంటనే ప్రకటించి కార్మికులకు చెల్లించాలని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్ కోరారు. ఆర్జీ–2 ఏరియా వకీల్‌పల్లి గని, ఓసీపీ–3 కార్మికులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్, ఎల్లో కార్డు జారీ విధానంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు శేఖర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రామగుండం బల్దియాకు ఇద్దరు అకౌంటెంట్లు



రాజ్‌కుమార్



రవితేజ

కోల్‌సిటీ: రామగుండం నగర పాలక సంస్థకు ఇద్దరు సీనియర్ అకౌంటెంట్లను నియమించారు. గోదావరిఖని ఎల్బీనగర్‌కు చెందిన ఐత రాజ్‌కుమార్, పవర్ హౌస్‌కాలనీకి చెందిన రవితేజ 2022లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సీనియర్ అకౌంటెంట్ పరీక్షల్లో కొలువులు సాధించారు. దీంతో వీరిద్దరిని అకౌంటెంట్ విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు. బుధవారం విధుల్లో చేరిన రాజ్‌కుమార్, రవితేజ.. నగర మేయర్ అనిల్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

సూపరింటెండెంట్ మనోహర్..

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మనోహర్‌రెడ్డిని మంథని మున్సిపాలిటీకి బదిలీ చేశారు. మనోహర్ బుధవారం మంథనిలో బాధ్యతలు స్వీకరించారు.

'సీఎం సారూ.. బకాయిలు చెల్లించండి'



పోస్ట్‌కార్డులు వేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: 'సీఎం సారూ.. మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు అందక మోయలేని భారంతో అవస్థలు పడుతున్నాం.. పెండింగ్ బకాయిలను చెల్లించాలి' అంటూ పట్టణంలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీ విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డిని పోస్టుకార్డుల ద్వారా వేడుకున్నారు. పెద్దపల్లిలోని హెడ్‌పోస్టాఫీసులో బుధవారం విద్యార్థులంతా పోస్టుకార్డులు డబ్బాలో వేశారు. పరీక్ష రుసుం, ప్రాక్టికల్ రికార్డ్స్, పుస్తకాలు తదితర ఫీజుల కోసం ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక కళాశాల యాజమాన్యాలు సకాలంలో వేతనాలు ఇవ్వడంలేదని అధ్యాపకులు వాపోయారు.

సంక్షిప్త వార్తలు

- **ఆదివాసీ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ**

పెద్దపల్లిరూరల్: ఆదివాసీ దినోత్సవాన్ని ఈనెల 9న పోరాటయోధుల దినోత్సవంగా జరుకుందామని ప్రజాసంఘాల నేతలు కుమారస్వామి, బాలసాని రాజయ్య, రాజగోపాల్ అన్నారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. 9, 10వ తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ సభకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలన్నారు.

- **ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని అర్హులైన ఎస్సీలకు ఇప్పించండి**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కనగర్తిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం (సర్వే నంబరు 199/ఎ)లో ఏడున్నర ఎకరాల భూమిలో నిరుపేద ఎస్సీలు ఇళ్లు కట్టుకునేందుకు వీలుగా పట్టాలు ఇప్పించాలంటూ కనగర్తికి చెందిన మాల, మాదిగలు కోరారు. తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందించారు.

- **విధుల్లో చేరిన ప్రిన్సిపాల్**

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా విశ్వప్రసాద్ విధుల్లో చేరారు.

- **పుస్తెమెట్టెలు అందజేత**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వీరబోయిన మానస పెళ్లికి బుధవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ రంగనాయక సభ్యులు పుస్తె, మెట్టెలు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కొమ్ము కరుణాకర్, నల్ల మధుకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, బండి సంపత్, లక్ష్మణ్, మురళీకృష్ణ ఉన్నారు.

- **కరెంట్ షాక్‌తో ఆవు మృతి**

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లో బుధవారం కరెంట్ షాక్‌తో ఆవు మృతిచెందింది. గ్రామానికి చెందిన కొవ్వూరి సురేశ్‌కు చెందిన ఆవు రత్నాపూర్ శివారులో మేతకు వెళ్లింది. ఈ క్రమంలో 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఎర్తింగ్ వైర్ తాకి కరెంట్ షాక్‌తో మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ పల్లె ప్రతి కోరారు.

- **రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి**

రామగిరి: సెంటనరీకాలనీలో విశ్వకవి, నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి బుధవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

- **సైబర్ మోసాలపై అవగాహన**

పాలకుర్తి: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని బసంత్‌నగర్ ఎస్సై స్వామి సూచించారు. మండలంలోని పుట్నూర్ గ్రామ శివారులో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించే పోస్టర్‌ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.

- **ఇన్‌స్పెక్టర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

గోదావరిఖనిటౌన్: దొంగతనం చేసిందన్న నెపంతో దళిత మహిళ సునీతపై షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి మరో నలుగురు పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజరత్నం, రాష్ట్ర నాయకులు మద్దెల దినేశ్ ఆరోపించారు. సదరు పోలీసుల ఉద్యోగాలను తొలగించి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

- **ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం**

జూలపల్లి: మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని జూలపల్లి పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నేత కార్మికులను సన్మానించారు.

- **కార్మికులను ప్రభుత్వం ఆదరించాలి**

సుల్తానాబాద్: చేనేత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పద్మశాలీ సేవా సంఘం అడ్‌హక్ కమిటీ జిల్లా చైర్మన్ వలస నీలయ్య, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుర్ల లక్ష్మీనారాయణ కోరారు. బుధవారం సుల్తానాబాద్‌లో నేత కార్మికులను ఘనంగా సన్మానించారు.

- **పుట్టినబిడ్డకు ముర్రుపాలు శ్రేష్టం**

రామగుండం: పుట్టిన బిడ్డకు బాలింతలు విధిగా ముర్రుపాలు పట్టించాలని సీడీపీవో అలేఖ్య అన్నారు. అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు.

జ్యోతినగర్: కార్పొరేషన్ మూడో డివిజన్ అన్నపూర్ణకాలనీ అంబేద్కర్ భవన్‌లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

మంథని: మున్సిపల్ పరిధిలోని బోయిన్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

సుల్తానాబాద్: పట్టణంలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురికాలనీలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు జిల్లా సంక్షేమ అధికారి, డీడబ్ల్యూవో రవూఫ్‌ఖాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక మార్కండేయకాలనీలోని అంగన్వాడీ కేంద్రం-4లో గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన చేశారు.

రామగిరి: మండలంలోని బుధవారంపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.



పెద్దపల్లిలోని దేవిడి రోడ్డుపై పెద్దగుంతలు ఏర్పడ్డాయి. పైడా బజార్ నుంచి హనుమాన్ టెంపుల్ కంచరబావి వరకు మిషన్ భగీరథ కోసం రోడ్ కటింగ్ చేసి వదిలిపెట్టారు. ప్రతీ ఐదు మీటర్లకు ఒక కటింగ్ పెట్టడంతో ప్రమాదకరంగా మారింది. రెండేళ్లు గడుస్తున్నా పటించుకునే వారు కరువయ్యారు. నాలుగు పెద్ద గుంతలు తోడి వదిలి పెట్టారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించడం లేదు. – సరళతివారీ, దేవిడిరోడ్డు, పెద్దపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46608

రైల్వే సమాచారం (రామగుండం)

రామగుండం నుంచి ప్రతీ గురువారం బల్లార్షా, వరంగల్ వైపు రాకపోకలు సాగించే వారాంతపు రైళ్లు

బల్లార్షా వైపు..


12512 రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.10.00లకు
12592 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.09.39లకు
12687 మధురై ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.8.29లకు
16031 అండమాన్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం గం.06.59లకు
16317 హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.07.34లకు

వరంగల్ వైపు..

12296 సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.09.45లకు
12511 రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.09.26లకు
12577 భాగ్‌మతి ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.11.05లకు
12591 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.09.26లకు



వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 7 గంటల వరకు వసతి గదుల సమాచారం..

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	18	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	17	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	52	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	51	448
పార్వతీపురం స్పెషల్	31	672
పార్వతీపురం సాధారణ	38	336

– వేములవాడ

రక్తం నిల్వలు

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లోని బ్లడ్ సెంటర్‌లో బుధవారం వరకు ఎ- పాజిటివ్ 12, బీ-పాజిటివ్ 12, బీ-నెగిటివ్ 02, ఏబీ-పాజిటివ్ ఒకటి, ఓ-పాజిటివ్ 11, ఓ-నెగిటివ్ 02 యూనిట్ల రక్తం అందుబాటులో ఉందని బ్లడ్ సెంటర్ ల్యాబ్ ఇన్‌చార్జి సంపత్ తెలిపారు. అత్యవసరంగా రక్తం కావాల్సిన వారు 90149 43487 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఆధ్యాత్మికం

వైభవంగా గోదా తిరునక్షత్ర వేడుకలు

సుల్తానాబాద్: ఆండాళ్, గోదాదేవి తిరునక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోదా అమ్మవారికి విశేషాలంకారణలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. గోదా, కృష్ణ అష్టోత్తర నామాల పారాయణం, సామూహిక విష్ణు సహస్రనామాల పారాయణం చేశారు.

శివాలయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో తిరుపతి

ఓదెల: శివాలయం పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో జి.తిరుపతి ఆదేశించారు. మండలంలోని కొలనూర్ శివాలయం పనులను బుధవారం ఎంపీడీవో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శివాలయం పనులకు ఎవరూ ఆటంకం కలిగించొద్దన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, ఆలయ చైర్మన్ కలకొండ రాజిరెడ్డి, ఎంపీవో షబ్బీర్, మాజీ ఎంపీటీసీ పర్శ రమేశ్ ఉన్నారు.

న్యాయవాదుల నిరసన, విధుల బహిష్కరణ

గోదావరిఖనిటౌన్: జనగాంలో న్యాయవాదులు గద్దల అమృతరావు, కవితపై అక్కడి పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ బుధవారం గోదావరిఖని న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, నాయకులు పులిపాక ప్రవీణ్, గోసిక ప్రకాశ్, లింగస్వామి, సంతోష్, వరలక్ష్మి, చందాల శైలజ, పుర్మ శ్రీనివాస్, వేల్పుల మురళీధర్ యాదవ్, దేశెట్టి అంజయ్య, అరుణ్‌కుమార్, చంద్రశేఖర్, భూమయ్య, ఉమర్, కుమార్, బోయిన శ్రీనివాస్, మెండె శ్రీధర్, విక్రం, దాదా సలాం, అంజలి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

గోదావరిఖని: సింగరేణి ఓసీపీల్లోని భారీ యంత్రాల్లో అగ్నిప్రమాదాల నివారణపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం రీజియన్‌లోని ఓసీపీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అవగాహన కల్పించారు. మెకానికల్ డీడీఎంఎస్ సుధీర్‌గణపత్‌రావు ఖైసరే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారీయంత్రాలను వినియోగించేటప్పుడు రక్షణ పరికరాల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రమాదాలు జరగకుండా అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. యంత్రాల్లో ఉన్న రక్షణ పరికరాలను వినియోగించే విధానంపై ఉద్యోగులకు తప్పనిసరిగా అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ, అధికారులు వెంకటరమణ, నర్సింహారావు, వీటీసీ మేనేజర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

బదిలీ కార్యదర్శికి సన్మానం

జూలపల్లి: మండలంలోని తేలుకుంటలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ఇటీవల బదిలీ అయిన తాళ్ల కిరణ్‌ను బుధవారం గ్రామ పంచాయతీలో సన్మానించారు. మహిళా సంఘాల సభ్యులు గ్యాజంగి శ్యామల, మధురమ్మతో పాటు శ్రీను, కాంతయ్య పాల్గొన్నారు.